నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644

**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది
--------------
ఆధునికపు మనిషి అవివేకిగా తాను
తెలివియున్న గాని తెలియనట్లు
స్వార్థబుద్ధితోడ సకలమ్ము నాదంటు
నాశనమ్ము జేసె నవని సిరిని

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి

**విలేకరులు కావలెను**
తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 133 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 10-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

# రాఖీ మహోత్సవం





## ప్రముఖుల శుభాకాంక్షల వెల్లువ..

- ప్రత్యేక పర్వదినం రోజు అందరికీ విషెస్: మోదీ
- అన్న చెల్లెల ప్రేమకు నమ్మకానికి ప్రతీక: అమిత్ షా, గడ్కరి
- మీ అందరికీ అన్నగా నేనున్నా: చంద్రబాబు
- మహిళాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: రేవంత్ రెడ్డి
- రక్షాబంధన్ తో బంధాలు మరింత బలోపేతం :కేసీఆర్

హైదరాబాద్
అన్న చెల్లెల మధ్య ఉండే ప్రేమ ఆప్యాయత నమ్మకాలకు ప్రతికగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రధానితో పాటు ఏపీ తెలంగాణ ముఖ్యమంత్రిలు ఇతర రాజకీయ ప్రముఖులు తమ సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు..

-మిగతా 2 లో





## ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర

- పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన
- బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- మీడియా చిట్‌చాట్‌లో మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. ప్రజలు కూడా నేరుగా వచ్చి కలుస్తున్నారని అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలిపారు.

-మిగతా 2 లో

## 334 రాజకీయ పార్టీలను.. జాబితా నుంచి తొలగించిన ఈసీ

- 2019 నుంచి ఏ ఒక్క ఎన్నికల్లో పోటీ చేయని ఈ రాజకీయ పార్టీలపై ఈ నిర్ణయం
- ఈసీ వద్ద రిజిస్టర్ అయినప్పటికీ గుర్తింపులేని 334 రాజకీయ పార్టీలు
- ఈ పార్టీల కార్యాలయాలు భౌతికంగా కూడా ఎక్కడా లేవు

న్యూఢిల్లీ
దేశవ్యాప్తంగా 334 రాజకీయ పార్టీలను రిజిస్టర్ జాబితా నుంచి ఎన్నికల సంఘం (ఈసీ) తొలగించింది. 2019 నుంచి ఏ ఒక్క ఎన్నికల్లో పోటీ చేయని ఈ రాజకీయ పార్టీలపై ఈ నిర్ణయం తీసుకున్నది. ఈసీ వద్ద రిజిస్టర్ అయినప్పటికీ గుర్తింపులేని 334 రాజకీయ పార్టీలు 2019 నుంచి ఆరేళ్లలో ఏ ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయలేదని ఈసీ తెలిపింది. ముఖ్యమైన ఈ షరతును నెరవేర్చడంలో విఫలమైనందుకు రిజిస్టర్ అయిన 334 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు శనివారం పేర్కొంది.కాగా, గుర్తింపు లేని ఈ 334 రాజకీయ పార్టీలు దేశవ్యాప్తంగా

-మిగతా 2 లో

## ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

### రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం

- జిల్లాల కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్ష
- ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశం
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం నాడు ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్

-మిగతా 2 లో



## ఆగస్టు 15న పుతిన్ - ట్రంప్ భేటీ..

### యుద్ధానికి ఎండ్ కార్డ్ పడనుందా..!

**న్యూఢిల్లీ ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారత్‌పై సుంకాల బాదుడుకు తెరతీసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి దృష్టి సారించారు. సంధి కుదిర్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్.. రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ను కలుస్తాను అని ప్రకటించారు.ఆగస్టు 15న అలస్కాలో పుతిన్‌తో భేటి అయి పలు విషయాలపై చర్చిస్తానని ట్రంప్ తెలిపారు. దాంతో, ఇరువురి మధ్య జరుగబోయే సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ట్రంప్, పుతిన్‌ల భేటీని భారత్ స్వాగతించింది. అని ట్రంప్ ప్రకటించారు. ఈ సమావేశం

-మిగతా 2 లో



## ట్యాపింగ్ చేయించలేదని ప్రమాణం చేస్తావా

- ఆలయాలు, చర్చికి, మసీదుకు ఎక్కడికైనా వెళదామా
- కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్

హైదరాబాద్,
ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసులు ఇవ్వడంపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. నేను ఏం తప్పు చేప్పిన? సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు కదా?

-మిగతా 2 లో

## ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత..!

- సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటు
- రూ.80,000 కోట్ల పెట్టుబడులకు ఆసక్తి
- సీఎం రేవంత్ రెడ్డితో ఎన్టీపీసీ చైర్మన్ భేటీ



హైదరాబాద్,
తెలంగాణకు ఇదో శుభకర దినంగా చెప్పాలి. పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించిన జాతీయ శక్తి రంగంలో అగ్రగామి ఎన్టీపీసీ.. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం.. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తమ భవిష్యత్ ప్రణాళికలను వివరించింది. రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి

-మిగతా 2 లో

## ఆపరేషన్ సింధూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

- ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్



ఢిల్లీ, ఆగస్టు 9
ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో ఐదు పాకిస్తాన్ జెట్లను పేల్చిపడేశాము. ఐదు జెట్లను మాత్రమే కాకుండా.. ఓ భారీ 'ఎయిర్‌బర్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్'ను కూడా కూల్చేశాము. రెండు వైమానిక స్థావరాలు ధ్వంసం చేశాం.

-మిగతా 2 లో

## వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల్లో ఉండను



మూడేళ్ల వరకే కొనసాగుతా.. ఏ పార్టీలోకి చేరును

హైదరాబాద్,
బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మల్లారెడ్డి తన రాజకీయ జీవితంపై సంచలన కామెంట్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. తాను రాజకీయంగా బీజేపీ వైపా, తెలుగుదేశం వైపా,

-మిగతా 2 లో

## హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

- కావాలనే రిజర్వేషన్లపై బీజేపీ రాద్ధాంతం
- పొన్నం ప్రభాకర్



హైదరాబాద్
బీసీల రిజర్వేషన్లపై బీజేపీ పార్టీ కావాలనే రాద్ధాంతం చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టంచేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు.

-మిగతా 2 లో

# ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

(మొదటి తరువాయి)

మిట్టల్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని చెప్పారు. కలెక్టరేట్లలో ఏమైనా మంచి డిజైన్లు ఉంటే కనుక వాటిని హైదరాబాద్ కు పంపాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు ఆయన సూచించారు. గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామన్నారు. వాటి ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపించారు. అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫీసుకి పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై తెలంగాణ ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసింది. ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్లకు భట్టి విక్రమార్క వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించాం. ఈ ఆగస్టు నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలోప్రభుత్వం ఉంది. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కనుక కలెక్టర్లు దీనిపై సత్వరం స్పందించి వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఏమైనా సందేహాలు ఉంటే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు, ని సంప్రదించాలని' కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర

(మొదటి తరువాయి)

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి. భాజపా మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్‌ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ధర్నాలో బీఆర్‌ఎస్ ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు- తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం చేసిందని, చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు.

# వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల్లో ఉండను

(మొదటి తరువాయి)

బీఆర్‌ఎస్ పార్టీల వైపా అన్నది కాదని... తాను ఇప్పటికీ కూడా బీఆర్‌ఎస్‌లోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు మల్లారెడ్డి. తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు. తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు.

# హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

(మొదటి తరువాయి)



ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# ట్యాపింగ్ చేయించలేదని ప్రమాణం చేస్తావా

(మొదటి తరువాయి)

ఆమెకు లీగల్ నోటీసులిస్తారా? రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు కదా? ఆ విషయం కోర్టు ముందుంది. ఆయనకు నోటీసులిస్తావా? అసలు నోటీసులు ఇవ్వాలనుకుంటే కేసీఆర్, ఆయన కొడుకు ఎప్పటికీ జైల్లోనే ఉంటారని అన్నారు. వాళ్లు తిట్టని తిట్లు లేవు. మాట్లాడని బూతుల్లేవు. చేయని తప్పులు లేవు. జరపని అవినీతి లేదు... నోటీసులిస్తే.. ఏం చేయాలో తనకు తెలుసని బండి సంజయ్ అన్నారు.ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర?త్వం లేదని విమర్శించారు. ఆ నోటీసులకు భయపడే వ్యక్తిత్వం నాది. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాలేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలుకు పోయి వచ్చినోడినని గుర్తు చేశారు. ఏ గుడికి అంటే ఆ గుడికి నా కుటుంబంతో సహా వస్తా... నువ్వు కూడా నీ భార్యా, పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వస్తావా? వచ్చి ఫోన్ ట్యాపింగ్ తో నాకు సంబంధం లేదు? అని ప్రమాణం చేయిస్తావా?... నువ్వు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు నేను, నా కుటుంబ సభ్యులంతా ప్రమాణం చేస్తాం. నీకు ఆలయంపై నమ్మకం లేదంటే మసీదు, చర్చికైనా వెళదాం. ప్రమాణానికి సిద్ధమా? నా సవాల్ కు స్పందించాలని కోరుతున్నానన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి. ఎందుకంటే ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు. అయినా మీరు ఇంకా ఎట్లా బీఆర్‌ఎస్ లో ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు.ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలనే విషయంలో మాకు స్పష్టత ఉంది. ఎందుకంటే సిట్ పరిమితి చాలా తక్కువ. ఎందుకంటే మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖుల, సినీ తారల, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. ఆ డబ్బుల లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. ఈడీ మాత్రమే విచారణ చేస్తేనే అది సాధ్యమవుతుంది. అట్లాగే టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించింది. ఇది పూర్తిగా కేంద్ర పరిధిలోని అంశం... ఎస్‌ఐబీ చీఫ్ గా ప్రభాకర్ రావును నియమించడం కేంద్ర హోంశాఖ నిబంధనలకు విరుద్ధం. ఎందుకంటే ఎస్‌ఐబీ చీఫ్ గా నియమితులైన వ్యక్తి ఐజీ స్థాయి అధికారి అయి ఉండాలి. కానీ ప్రభాకర్ రావు అప్పటికే రిటైర్డ్ అయ్యారని గుర్తు చేశారు. ప్రభాకర్ రావు ఐజీగా కొనసాగుతున్నారని కేంద్ర హోంశాఖకు కేసీఆర్ తప్పుడు సమాచారమిచ్చి ఎస్‌ఐబీ చీఫ్ గా నియమించారు. అట్లాగే జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ పోలీసులు ఆధారాలతోసహా వెల్లడించారు. జడ్జీలకు నోటీసులిచ్చి పిలిచి స్టేట్ మెంట్ రికార్డ్ చేసే అధికారం సిట్ కు ఉందా? అది జరిగే పనికాదు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రుల ఫోన్లను కూడా గత ప్రభుత్వం ట్యాప్ చేసింది. ఆ ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయన్నారు. భార్యభార్తల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు మీరు. అసలు ఎస్‌ఐబీ దేని కోసం పనిచేయాలి? మావోయిస్టుల కదలికల కోసం పనిచేయాలి కదా? ఎంతో మంది ఎస్‌ఐబీ అధికారులు మావోయిస్టుల చేతిలో బలయ్యారని తెలియదా? అని ప్రశ్నించారు. సిట్ అధికారులపై మాకు నమ్మకం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేదు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు, ఫార్ములా ఈ రేసుసహా అనేక కేసుల్లో విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కల్వకుంట్ల కవితకు కూడా నోటీసులిచ్చి విచారణ జరపాలని కోరుతున్నానన్నారు.

# రాఖీ మహోత్సవం

(మొదటి తరువాయి)

ప్రత్యేక పర్వదినం: ప్రధాని మోదీ

సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు"ఈ ప్రత్యేకమైన రాఖీ పండుగ సందర్భంగా అందరికీ నా శుభాకాంక్షలు అని పోస్ట్ చేశారు.

**విడదీయరాని ప్రేమ ,విశ్వాసం: అమిత్ షా**

సోదర సోదరీమణుల మధ్య ఉండే విడదీయరాని ప్రేమ, విశ్వాసం, రక్షణ అనే బంధానికి అంకితమైన పవిత్రమైన పండుగ "రక్షాబంధన్"ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని ఉత్సాహాన్ని నింపాలని భగవంతుని ప్రార్థిస్తున్నా అని అమీషా తెలిపారు.

**మీ కోసం నేనున్నా: చంద్రబాబు**

అన్నాచెల్లెళ్ల అనుబంధం వ్యక్తం చేస్తూ నీకోసం నేనున్నా అనే భరోసా కల్పించే శుభ సందర్భమే రాఖీ పర్వదినమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అందుకే రాఖీ పౌర్ణమి మనందరికీ ప్రత్యేకమని అన్నారు. మీ అందరికీ అన్నగా... మీకు రక్షణ కల్పించే, మీ జీవితాల్లో వెలుగులు నింపి బాధ్యత నాది అని ఆడబిడ్డలకు భరోసా ఇచ్చారు.. మహిళల కోసం అహర్నిశలు పనిచేస్తానని హామీ ఇచ్చారు..

**మహిళాభ్యున్నతే లక్ష్యం: రేవంత్ రెడ్డి**

ప్రేమ ఆప్యాయలతో అన్నాచెల్లెళ్ల . అక్క తమ్ముళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ, పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా ముగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ శుభ దినం రోజున అందరి ఇళ్లల్లో ఆనందం, ఆరోగ్యం తో గడపాలని ఆకాంక్షించారు.. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో మహిళాభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు , పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు,

**రక్షాబంధన్ తో అన్నచెల్లెళ్ల అనుబంధం బలోపేతం: కెసిఆర్**

అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల నడుమ అనురాగం బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా ప్రజలందరికీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధన్ పండుగ సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, నిబద్ధతకు చిహ్నం అని పేర్కొన్నారు. శ్రావణ మాస పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగ, అన్న చెల్లెల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు

# 334 రాజకీయ పార్టీలను.. జాబితా నుంచి తొలగించిన ఈసీ

(మొదటి తరువాయి)

వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవని ఈసీ తెలిపింది. అయితే జాబితా నుంచి తొలగించిన ఈ పార్టీల కార్యాలయాలు భౌతికంగా కూడా ఎక్కడా లేవని పేర్కొంది. మొత్తం 2,854 నమోదిత గుర్తింపు లేని రాజకీయ పార్టీల్లో 334 పార్టీల తొలగింపు తర్వాత 2,520 రాజకీయ పార్టీలు రిజిస్టర్ జాబితాలో ఉన్నట్లు ఈసీ వివరించింది. ప్రస్తుతం ఆరు జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడించింది.

# ఆగస్టు 15న పుతిన్ - ట్రంప్ భేటీ..

(మొదటి తరువాయి)

తర్వాత ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకడంపై స్పష్టత రానుందని ఇండియా భావిస్తోంది.అమెరికా, రష్యాల మధ్య అవగాహన కుదిరినందుకు సంతోషిస్తున్నాం. ఇరుదేశాధినేతలు ఆగస్టు 15న అలస్కాలో భేటి కావడాన్ని స్వాగతిస్తున్నాం. ఈ సమావేశంతో నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పడనుందని ఆశిస్తున్నాం. రష్యా, ఉక్రెయిన్ శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ పలు సందర్భాల్లో ప్రస్తావించారు. అని శనివారం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ట్రంప్, పుతిన్ భేటి అనంతరం రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య భూభాగాల తరలింపు ఉండే అవకాశముందని సమాచారం.

# ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

(మొదటి తరువాయి)

మే 9, 10 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. మే 9వ తేదీ రాత్రి ఎక్కువగా పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు చేశాం. డ్రోన్, ఎస్ 400 గగనతల రక్షణ వ్యవస్థ బాగా పనిచేసింది. వారి యుద్ధ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నాం. వాటిని ఎంతో సమర్థవంతంగా కూల్చిపడేశాం. ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు స్పష్టమైన సందేశమిచ్చాం' అని ఆయన అన్నారు. కాగా, ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపారు. 26 మందిని బలి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. దీంతో 100 మంది ఉగ్రవాదులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఉగ్రవాదులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకోవటంతో పాక్ తట్టుకోలేకపోయింది. యుద్ధానికి దిగింది. యుద్ధంలో భారీ ఎత్తున నష్టపోయింది. చివరకు తోకముడిచింది.

# ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత..!

(మొదటి తరువాయి)

పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్.. నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతో ఉపాధి అవకాశాల సృష్టించడం.. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## 2025 ఆగస్టు 10, ఆదివారం




**తిథి**
ప్రతిపద - రా. 12:03 వరకు
ద్వితీయ -ఆ తరువాత ప్రారంభం
నక్షత్రం
శతభిషం- ఉదయం 5:14 వరకు
పూర్వాభాద్రపద - ఆ తరువాత ప్రారంభం
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:29 - 5:14
అభిజిత్ ముహూర్తం: 12:00 - 12:52
అమృతకాలం: ఉద. 10:38 - 12:26
అశుభ సమయాలు
రాహుకాలం: సా. 4:52 - 6:28
యమగండం: ఉద. 12:15 - 1:52
దుర్ముహూర్తం: ఉ. 4:56 - 5:48 & 5:48 - 6:40
వర్జ్యం: ఉద. 10:38 - 12:26

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

### వస్పుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**ఆమనగల్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆమనగల్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువజన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేశారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి అవకాశాలు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధనంజయ్య, యువజన నాయకులు మంగ్లీ రాములు, కామ్య రాజేష్, షాబుద్దీన్, కొండల్ రెడ్డి, ఖాదర్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దేవరకొండ, ఆగస్టు 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్ , దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశానుసారం శనివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేరేడుగొమ్ము మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నీలం ఆంజనేయులు యాదవ్ అధ్యక్షతన ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి యువజన నేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. యువజన కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు పాల్గొని యువజన కాంగ్రెస్ విశిష్టతను తెలియజేస్తూ యువనాయకతం అంత సంఘటితంగా ఉంది పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ సోషల్ మీడియా నాగటి హరీశ్, మండల ప్రధాన కార్యదర్శి రహీమ్ పాషా, యువజన కాంగ్రెస్ నేతలు కుంభం రామకృష్ణ గౌడ్, ఈద నాగరాజ్, కనకటి కృష్ణ, మస్క శ్రీను, కేతావత్ కార్తీక్, విజయుడు, అనేపాక మల్లికార్జున, కొత్తపల్లి సైదులు, కొట్టేపాక ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

### -బోసు రవి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**కల్వాల్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని కల్వాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బోసు రవి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాహుల్ గాంధీని ప్రధాని చేయడంలో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, తాలూకా అధ్యక్షుడు దాలపతిగౌడ్, ఉపాధ్యక్షులు శబ్బుద్దీన్, ఇమ్రాన్ బాబా, టౌన్ అధ్యక్షుడు భానుకిరణ్, అన్నాస్ పల్లి అధ్యక్షుడు భరత్ యాదవ్, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

# అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం

### ముఖ్య అతిథులుగా టాస్క్- సీవోవో సుంకిరెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్




**మహబూబ్‌నగర్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అమర్ రాజా గ్రూప్ ఆధ్వర్యంలోని రాజన్న ఫౌండేషన్ నిర్వహణలో దేశంలో మూడవ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టాస్క్ సంస్థ కార్యనిర్వాహక అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ- "పాలమూరు ప్రాంత నిరుద్యోగ యువతకు ఇది సువర్ణావకాశం. గ్రామీణ యువతకు సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్, జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి, పరిశ్రమల అనుభవంతో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ కేంద్రం దోహదపడుతుంది. 'మల్టీ స్కిల్ టెక్నీషియన్' కోర్సులో ప్రాక్టికల్, థియరీ శిక్షణతో పాటు ఉచిత భోజన, వసతి, రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి" అని తెలిపారు.కార్యక్రమంలో టాస్క్ ప్రతినిధులు, అమర్ రాజా, రాజన్న ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ

### ఉప్పల నివాసంలో రక్షాబంధన్ వేడుకలు



**ఎల్బీనగర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగోల్‌లోని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసంలో రక్షాబంధన్ వేడుకలు హృద్యంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అక్క సోమ నాగరాణి, చెల్లెలు కసనగొట్టు మంజుల రాఖీ కట్టి ప్రేమానుబంధాన్ని చాటారు.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. జీవితాంతం అండగా ఉండాలన్న ఆకాంక్షతో ఆడబిడ్డలు అన్నాదమ్ముల చేతికి రక్షాబంధనాన్ని కట్టడం గొప్ప సంప్రదాయమని వివరించారు.

# ప్రజానాయకుడికి రాఖీ కట్టి శుభాకాంక్షలు

### బిఆర్ఎస్ మహిళా విభాగం తరపున ఎమ్మెల్యే వివేకానంద్‌కు మంగళహారతులు



**పేట్ బషీరాబాద్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పండుగను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాళ్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మంగళహారతులతో సోదర భావాన్ని చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో సోదరత్వానికి ప్రతీక. నా విజయానికి తోడుగా నిలిచిన మహిళా నాయకురాళ్లకు ఎల్లవేళలా రుణపడి ఉంటాను" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రాఖీ కట్టి మొక్కను బహుమతిగా ఇచ్చిన సోదరి

### జాతీయ యువజన అవార్డు గ్రహీత శివకుమార్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రక్షాబంధన్ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత శివకుమార్‌కు ఆయన అక్క రాఖీ కట్టి, ప్రేమానుబంధానికి ప్రతీకగా మొక్కను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహోదర బంధాన్ని చాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కను బహుమతిగా ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఎమ్మెల్యే సమక్షంలో లక్ష్మయ్య జన్మదిన వేడుకలు



**యాచారం, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ఎట్టి లక్ష్మయ్య 45వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి క్యాంప్ కార్యాలయంలో గ్రామస్తులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామంలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.లక్ష్మయ్య మాట్లాడుతూ, టీఆర్ఎస్‌లో గుర్తింపు రాక కాంగ్రెస్‌లో చేరానని, పార్టీ ఇచ్చిన ప్రాధాన్యతకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.
కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ వేడుకలు

### -సత్తు వెంకటరమణారెడ్డి నివాసంలో విద్యార్థినుల రాఖీ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఇంజనీరింగ్ విద్యార్థినులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వీట్లు తినిపించుకుని పరస్పరంగా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రాఖీ పండుగ బంధాలను దృఢం చేస్తుందని, అందరూ ఆనందంగా జరుపుకోవాలని వెంకటరమణారెడ్డి ఆకాంక్షించారు.

# జ్యోతి చికిత్స బాధ్యత తీసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### మానవత్వానికి మారుపేరుగా నిలిచిన మునుగోడు ఎమ్మెల్యే



**మునుగోడు, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మండలం కస్తాల గ్రామానికి చెందిన 14 ఏళ్ల జ్యోతి జువైనల్ డయాబెటిస్ వ్యాధితో బాధపడుతుండగా, ఆమె చికిత్స బాధ్యతను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా తీసుకున్నారు.ఆమె బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, "నేనున్నాను పూర్తి బాధ్యత నాదే" అంటూ హైదరాబాద్ బంజారాహిల్స్ అపోలో హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు.జ్యోతి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ఆపదలో ఆదుకునే ఆపద్బంధుడిగా, మానవత్వానికి ప్రతిరూపంగా రాజన్న నిలిచారు" అని పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళా కాంగ్రెస్ నేతలు



**షాపూర్‌నగర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్‌కు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు, అక్కచెల్లెమ్మలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కోలాట నృత్యాలు, శంకుశబ్దాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, "రాఖీ పండుగ సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీక. మీ అందరి జీవితాల్లో వెలుగులు నింపేలా ఆయురారోగ్యంతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శంభీపూర్ క్రిష్ణకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళా నేతలు



**శంభీపూర్, ఆగస్టు 8**
రాఖీ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణకు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 90 మందికి వైద్య సేవలు



**మియాపూర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వివేకానంద సేవా సంఘం వృద్ధాశ్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, ప్యాప్స్మియర్ తదితర పరీక్షలు నిర్వహించి 90 మందికి వైద్య సేవలు అందించారు. వైద్యులు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, సంఘ సేవకులు, ఆస్పత్రి ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

124 డివిజన్ కార్యాలయంలో మహిళల రాఖీ శుభాకాంక్షలు



**ఆల్విన్ కాలనీ, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత రామకృష్ణ గౌడ్‌కు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా విశిష్టతను సంతరించుకుందని పేర్కొన్నారు. రాఖీ కట్టిన మహిళలకు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిటిడి ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి బ్యానర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి మహోత్సవం సందర్భంగా బ్యానర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరు హరినాథ్, టిటిడి హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు టి సురేందర్అయ్యాళ్వార్, భక్తులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పండుగను పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సంగీత వాణి, జ్యోతి రాఖీ కట్టి ప్రేమానుబంధాన్ని చాటారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీమణి, బంధువులు పాల్గొన్నారు.

## డిండి మండల కేంద్రంలో ఘనంగా రాఖీ పౌర్ణమి ఉత్సవాలు



**దేవరకొండ, ఆగస్టు 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నల్లగొండ జిల్లా,డిండి మండల కేంద్రంలో గల శ్రీభక్త మార్కండేయ దేవాలయం వద్ద శనివారం ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు .సందర్భంగా యజ్ఞోపవీతరణం, నూలు పూర్ణిమ- గాయత్రీ ధారణ చేసుకున్నారు,మరియు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తియజేశారు ఈ కార్యక్రమం అనంతరం కీర్తి శేషు లు శ్రీ పున్న మార్కండేయ, పున్న శ్రీను, పున్న రమేష్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈకార్యక్రమంలో గ్రామ పురోహితులు శ్రీనివాస శర్మ, గంజి బాలయ్య, గుజ్జరి సత్తయ్య, గుర్రం రాములు, పున్న లింగమయ్య, శ్రీను, రచ్చ ఈశ్వరయ్య, శీను,దుర్గా ప్రసాద్, మధు, మార్కండేయ, సైదులు, పులిజాల రమేష్, గుజ్జరి గణేష్, కర్నాటి, కేశవులు, బిక్షపతి, ఆనంద్, రమేష్, శేఖర్, సురేష్, దినేష్,అనిల్, లవణ్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ

బిమాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.



**దేవరకొండ,**
**ఆగస్టు 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రేమానురాగాలకు రాఖీ పౌర్ణమి ప్రతీక అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భం అని ఆయన తెలిపారు. రక్షాబంధన్ సాంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజల్లో సహోదరత్వాన్ని మరింతగా పెంపొందిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ప్రేమనుబంధాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను నియోజకవర్గ ప్రజలంతా ఆనందోత్సాహల్లో జరుపుకోవాలని ఆయన కోరారు.

## యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్

షాపూర్‌నగర్‌లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**షాపూర్‌నగర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని షాపూర్‌నగర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ కాంగ్రెస్ దేశానికి గొప్ప నాయకులను అందించిందని, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో NSUI మాజీ అధ్యక్షుడు కూన రఘు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్, జిల్లా ఇంచార్జ్ సురేష్, జనరల్ సెక్రటరీ నిఖిల్ సాయి, ఇతర యువజన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

మట్ట భరత్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**వెల్దండ, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవకు అంకితంగా పనిచేయాలని, రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోతిలాల్, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, సీనియర్ నాయకులు, యువజన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చార్జీలు తగ్గించాలి: బీజేపీ డిమాండ్

రాఖీ పండుగ సందర్భంగా కల్వకుర్తిలో నిరసన



**కల్వకుర్తి, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పండుగను పురస్కరించుకుని ఆర్టీసీ చార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. హిందూ పండుగల సమయంలో మాత్రమే చార్జీలు పెంచుతున్నారని ఆరోపించిన బీజేపీ నాయకులు, వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## తలకొండపల్లిలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**తలకొండపల్లి, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తలకొండపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం యువత ముందుండాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆరిఫ్, మాజీ సర్పంచ్ శ్రీశైలం, ఇతర యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉపకేంద్ర మరమ్మతుల కారణంగా 9 గంటల నుంచి 2 గంటల వరకు



**కల్వకుర్తి, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక ఏఈ శ్రీనివాసులు తెలిపారు. మున్సిపాలిటీతో పాటు కల్వకుర్తి, వంగూరు, ఊరుకొండ, చారకొండ, వెల్దండ మండలాల్లోని పలు గ్రామాలకు విద్యుత్ నిలిపివేత ఉంటుంది. వినియోగదారులు ముందస్తుగా గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# రామగుండం 33వ డివిజన్‌లో విద్యుత్ టైమర్ల పునరుద్ధరణ



**రామగుండం, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
33వ డివిజన్ పరిధిలో విద్యుత్ లైట్లు సమయానికి వెలగకపోవడంపై ప్రజలు ఫిర్యాదు చేయడంతో, తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ స్పందించారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు విద్యుత్ అధికారుల సహకారంతో టైమర్లు పునఃస్థాపించారు.కొన్ని స్తంభాల వద్ద చెడిపోయిన టైమర్ల స్థానంలో కొత్తవి అమర్చనున్నట్లు తెలిపారు. ప్రజల తరపున అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిరిసిల్లలో 100 టన్నుల ఎరువుల గోదాం



**సిరిసిల్ల, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతులకు అత్యవసర సమయంలో ఎరువులు అందుబాటులో ఉండేందుకు అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూపారెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగ్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఇప్పటివరకు ఇతర జిల్లాల నుంచి ఎరువులు తెప్పించాల్సి వచ్చేది. ఇకపై జిల్లాలోనే బఫర్ స్టాక్ అందుబాటులో ఉంటుంది. ఎరువుల కొరత లేదని, రైతులు అసత్య ప్రచారాలను నమ్మవద్దని" సూచించారు.రుద్రంగి మండలానికి 450 యూరియా బస్తాలు చేరాయని, రేపు మరో 450 బస్తాలు రాబోతున్నాయని అధికారులు తెలిపారు.

# సోలార్ విద్యుత్ విస్తరణపై కలెక్టర్లతో సమీక్ష

### సెక్రటేరియట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి





**కరీంనగర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూకి, రెడ్కో సీఎండీ అనిలా పాల్గొన్నారు. గ్రామపంచాయతీ భవనాల నుంచి సెక్రటేరియట్ వరకు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, కలెక్టరేట్లు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర ప్రభుత్వ భవనాల వివరాలు వారం లోపు పంపించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో 6.70 లక్షల ఎకరాల్లో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నల్లమల డిక్లరేషన్ కింద అచ్చంపేటలో ఇప్పటికే ప్రారంభమైందని, ఆదిలాబాద్ జిల్లాలో త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.కరీంనగర్ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని వాకడే పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం చేసిన చింతకాయల అయ్యన్న కుటుంబ సభ్యులు

**నర్సీపట్నం.ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆయన భార్య పద్మావతి వారి కుటుంబ సభ్యులు శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పూజ కార్యక్రమం అనంతరం మహిళలకు తాంబూలాలు ప్రసాదం అందజేశారు.వ్రతానికి హాజరైన ప్రతి మహిళ సమాజంలో సంప్రదాయ స్థాపన ఎంతో ముఖ్యమని వారి కుటుంబ సభ్యులు భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సింగరేణి సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష



**భూపాలపల్లి, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సింగరేణి జీఎం కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి సేవలు, వైద్య సిబ్బంది, కార్మికుల గృహ వసతి, భద్రత, పార్క్ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. తక్షణ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మేనేజ్‌మెంట్‌ను ఆదేశించారు. జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డికి రాఖీలు కట్టిన చిన్నారులు



**వనపర్తి, ఆగస్టు 09(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి పలువురు మహిళలు, చిన్నారులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని మహిళలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

- **లక్ష్యం**

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

**మిషన్**

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

# యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కల్వకుర్తి, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణము లోని ఇందిరా నగర్ కమాన్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ గారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాల్ రాజు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బీస బాల్ రాజు మాట్లాడుతూ నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ ఒక మంచి వేదిక అని అన్నారు. అదే విధంగా కల్వకుర్తి మండలం,పట్టణంలో మన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి అండతో నా వంతు బాధ్యతగా యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి క్షణం కృషి చేస్తున్నానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని, మన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లో కి తీసుకెళ్తామని కల్వకుర్తి మండలంలోనీ అన్ని గ్రామాలకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గడప గడపకు తిరిగి ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ,కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి , కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు పుస్తకాల రాహుల్, నాని యాదవ్, విజయ భాస్కర్, రవి,సైదులు , ఆరిఫ్,పాండు రంగా రెడ్డి, ఆంజనేయులు,దున్న భాస్కర్,బండి సుదర్శన్, వెంకటేష్, మాలిక్, ప్రేమ్ కుమార్,వెంకట్ రెడ్డి, మధు కాంత్ , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**మంథని, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంథని నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ సమీపంలో జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.బస్టాండ్‌లో మహిళలతో రాఖీ వేడుకలు నిర్వహించి, వారి ప్రయాణ సౌకర్యం కోసం డిపో మేనేజర్‌ను కోరగా, అదనపు బస్సులు ఏర్పాటు చేశారు.యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, యువతకు రాజకీయంగా ఎదగడానికి ఇది మంచి వేదిక అని, గత పదేళ్లుగా గ్రామస్థాయిలో కమిటీల ద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేశామని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతోందని, రాహుల్ గాంధీని ప్రధాని, శ్రీధర్ బాబును సీఎం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాయంపేటను మోడల్ డివిజన్‌గా అభివృద్ధి చేస్తాం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీ



**హనుమకొండ, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రామీణ వాతావరణంలో అభివృద్ధికి నోచుకోని 31వ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం రైల్వే ట్రాక్ నుంచి పోచమ్మ ఆలయం వరకు రూ.90.50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర కమిషనర్ చౌహాన్ బాజ్ పాయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంగా పనిచేస్తామని, పోచమ్మ ఉత్సవాలకు ముందు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ అధ్యక్షుడు సురేందర్, నాయకులు సత్తు రమేష్, కృష్ణ, రవీందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ సమక్షంలో తపస్ రక్షాబంధన్ వేడుకలు

### ఉపాధ్యాయుల నుంచి రాఖీ, విద్యారంగ సమస్యలపై చర్చ



**కరీంనగర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.తపస్ నాయకులు మంత్రికి రాఖీ కట్టి "మాకు మీరు రక్ష, మీకు మేము రక్ష" అంటూ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కూడా ఉపాధ్యాయులకు రాఖీ కట్టి, రక్షాబంధన్ అనుబంధానికి ప్రతీకగా, జాతీయ సమగ్రతకు బలమైన పునాది అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. విద్యారంగ సమస్యలపై తపస్ బృందం మంత్రితో చర్చించి, 10వ తరగతి విద్యార్థులకు 20వేల సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని అభినందించారు.కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు కట్టా రాజేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి అంబటి వేణు కుమార్, ఇతర మండల బాధ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగులపై ప్రభుత్వ ఉదాసీనతపై జేపీసీ ఆగ్రహం

**ఆగస్టు 15 తర్వాత ఉద్యమానికి సిద్ధంగా ఉంటాం: మారం జగదీశ్వర్**



**కరీంనగర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చూపుతున్న ఉదాసీన వైఖరిని రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ తీవ్రంగా తప్పుబట్టింది. జేఏసీ చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పెండింగ్ బిల్లులు, రిటైర్మెంట్ ప్రయోజనాలు, జీపీఎఫ్, ఇన్సూరెన్స్ బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు. సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, ఉద్యోగుల డబ్బులను ఇతర పథకాల కోసం వినియోగించడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తాళ్లు వేసే పరిస్థితులు రావడం, ఉద్యోగులపై దాడులు, అవినీతి ముద్రలు అసహనీయమని తెలిపారు. "ఇది ఇలాగే కొనసాగితే ఆగస్టు 15 తర్వాత మా విశ్వరూపం చూస్తారు. మా సహనాన్ని పరీక్షించవద్దు" అని హెచ్చరించారు.కార్యక్రమానికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, వంటల రవీందర్ రెడ్డి, రాజేశ్వరరావు, వెంకటరెడ్డి, సుగుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షేక్ పేట్ డివిజన్ లో ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథ్ పర్యటన...

**కాంగ్రెస్ పటిష్టత కోసం కృషి చేయండి..**



**షేక్ పేట్, ఆగస్ట్ 09(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షేక్పేట్ డివిజన్ పరిధిలోని 11,18 బూత్ లలో ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ విశ్వనాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా బూత్ ల పరిధిలోని ప్రతి ఒక్కరితో మాట్లాడి అతి త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అమలవుతున్న పథకాల గురించి ఈ సందర్భంగా ఓటర్లకు విశ్వనాథ్ వివరించారు. ఈ కార్యక్రమంలో షేక్పేట్ డివిజన్ ప్రెసిడెంట్ డి.సత్యనారాయణ, నిజాముద్దీన్, అప్రోచ్, జ్యోతి, సోనీ, స్వరూప, రఘు, రమేష్ ముజీబ్, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ సభ్యుడికి రాఖీ కట్టి ఆశీర్వాదం

**అక్కా చెల్లెళ్ల ప్రేమానుబంధం**



**హైదరాబాద్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్‌కు అక్కా చెల్లెళ్లు రాఖీ కట్టి ఆశీర్వాదం అందించారు.కార్యక్రమంలో ఆయిళ్ళ లక్ష్మమ్మ, కరుణశ్రీ, ఉమాదేవి, రేణుక దేవి, కల్పనా దేవి, రాజేష్ గౌడ్, ఫనీంద్ర, తేజశ్విని, శిరీష, ధన్ను, సుఘంద్, నిధి, ధనశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి వివేక్

**జయరెడ్డి -గుణ చైతన్య రెడ్డి వివాహ వేడుక**



**సంగారెడ్డి, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమార్తె జయరెడ్డి, గుణ చైతన్య రెడ్డి వివాహం నిన్న రాత్రి ఘనంగా జరిగింది.ఈ రోజు తెలంగాణ కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి నూతన వధూవరులను కలిసి ఆశీర్వాదాలు అందజేశారు. వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయరమణ రావుకు రాఖీ కట్టిన ఎలిగేడు మార్కెట్ చైర్మన్ స్వరూప గౌడ్



**ఎలిగేడు, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పండుగను పురస్కరించుకుని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప గౌడ్, శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావును మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయురారోగ్యంతో ఆనందంగా ఉండాలని స్వరూప గౌడ్‌కు ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో క్విట్ ఇండియా దినోత్సవం

**పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**



**కరీంనగర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వతంత్రం కోసం మహాత్మా గాంధీ నేతృత్వంలో 1942లో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిందని, అల్లూరి, భగత్ సింగ్, తిలక్ వంటి మహనీయుల త్యాగాలను దేశం ఎన్నటికీ మర్చిపోదని అన్నారు.పీసీసీ ప్రధాన కార్యదర్శి రహ్మత్ హుస్సేన్ మాట్లాడుతూ, బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మరో పోరాటానికి సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.కార్యక్రమంలో పత్తి మధుసూదన్ రెడ్డి, వెన్న రాజా మల్లయ్య, బొబ్బిలి విక్టర్, విద్యాసాగర్, హైమద్, మాదాసు శ్రీనివాస్, చింతల కిషన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బహిరంగ సభ విజయవంతం చేయాలి

**ఆగస్టు 14న కరీంనగర్ సర్కస్ గ్రౌండ్‌లో సభ**



**కరీంనగర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ డిమాండ్‌తో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 14న కరీంనగర్ సర్కస్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పార్టీ నేతలు తెలిపారు.బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో శాసనమండలి పక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు సతీష్ కుమార్, బాలకిషన్, రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు హరిశంకర్ పాల్గొన్నారు.ఈ సభకు ఐదు నియోజకవర్గాల నుంచి బీసీలను భారీగా తరలించాలని నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్ విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. ఈ నెల 11న మరోసారి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# పండుగ రోజున బస్సుల కోసం పడిగాపులు



**హుస్నాబాద్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా చిగురుమామిడి మండలంలో ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు బస్సుల కోసం బస్టాండ్‌ల వద్ద బారులు తీరారు. వచ్చిన బస్సులు ఇప్పటికే ప్రయాణికులతో కిక్కిరిసిపోయిన నేపథ్యంలో, మరిన్ని బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతి బస్సులో అధిక సంఖ్యలో ప్రయాణికులు తరలిపోతుండటంతో, సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండుగ వేళ ప్రజల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఎలిగేడులో ఘనంగా రాఖీ పండుగ



**ఎలిగేడు, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలంలోని గ్రామాల్లో రాఖీ పండుగను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అన్నా-చెల్లెల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను ఆత్మీయంగా జరుపుకుంటూ బంధాన్ని చాటారు.

# చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డికి మహిళా మోర్చా నాయకురాలు, మహిళా కార్యకర్తలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం బీజేపీ కార్పొరేటర్ కార్యాలయంలో జరిగింది.

# హన్మంత్ రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డికి మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.బాచుపల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల రక్షణ, సంక్షేమం ప్రజా ప్రభుత్వానికి ప్రాధాన్యమని, రాఖీ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# మంత్రి పొన్నం నివాసంలో రాఖీ వేడుకలు

**రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్న మంత్రి సీతక్క**



**హైదరాబాద్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ వేడుకలు నిర్వహించారు. మంత్రి సీతక్క, తన సోదరులకు రాఖీ కట్టి, బట్టలు పెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా, కుటుంబ సమైక్యతను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు.



దుద్దిల్ల శ్రీనుబాబుకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన ఆరెల్లి శ్రీకృతి

# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

## ఎమ్మెల్యే బాలునాయక్



**దేవరకొండ, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ నృత్యాలు, పాటలతో విద్యార్థినులు అలరించగా, కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్‌తో పాటు అధికారులు, ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆదివాసీ జీవనశైలి ప్రాచీన చరిత్రకు, సంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిమాత బిడ్డలైన గిరిపుత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య భారతదేశంలో ఆదివాసీ ప్రజలు ఇంకా సమానత్వం కోసం, భూ హక్కుల కోసం, వివక్షలేని సమాజం కోసం పోరాటం చేస్తున్నారని, వారి హక్కుల పరిరక్షణకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆదివాసీలకు ప్రత్యేకమైన ఆచారాలు, సంస్కృతీ, సంప్రదాయాలు ఉన్నాయని, వారి ఉనికి, మనుగడ, హక్కుల పరిరక్షణకు గాను ఐక్యరాజ్యసమితి 1994లో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. అప్పటి నుంచి ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటూ, వారి విద్య, వైద్య, భూ హక్కుల సాధన, మౌలిక వసతుల కల్పనపై చర్చించుకునే దినంగా ప్రత్యేకతను సంతరించుకుందని వివరించారు. ఆదివాసీ సమాజ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని, గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను బలోపేతం చేయడానికి తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం రాఖీ పౌర్ణమి సందర్భంగా పాఠశాల విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు రాఖీ కట్టారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క

**అన్న -చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి రూపం రాఖీ పండుగ అన్న మంత్రి కోమటిరెడ్డి**



**నల్లగొండ ,ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం నాడు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క..రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రుల నివాస సముదాయంలో ఆయనకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు..ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకుని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.సీతక్క తనకు సొంత సోదరి లాగా అని మంత్రి తన ఆప్యాయతను వ్యక్తం చేశారు..అన్న చెల్లెళ్ల,అక్క తమ్ముళ్ళ అని అనుబంధాన్ని చాటే రాఖీ పండుగ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు..

## పుంజాలకు ఎంపీ వద్దిరాజు ఘన నివాళి



**హైదరాబాద్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** దివంగత కేంద్ర మంత్రి జస్టిస్ పుంజాల శివశంకర్ 96వ జయంతి సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాళులర్పించారు. బీసీలకు రిజర్వేషన్ల సాధనలో శివశంకర్ పాత్ర అపూర్వమని కొనియాడారు. "పట్టుదలతో రిజర్వేషన్లు సాధించిన అభినవ అంబేద్కర్" అని ప్రశంసించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, జిల్లాల కేంద్రాల్లో కాంస్య విగ్రహాలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతు బీమా కోసం ఈ నెల 13లోగా నమోదు చేయాలి

**ఎలిగేడు, ఆగస్టు9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రైతు బీమా ఎనిమిదవ పాలసీ సంవత్సరం ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానుందని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. జూన్ 2024 నుంచి జూన్ 2025 వరకు భూమి పాస్‌బుక్ పొందిన రైతులు ఈ నెల 13లోగా బీమా కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. 14-08-1966 నుంచి 14-08-2007 మధ్య జన్మించిన 18 నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు.నమోదు కోసం రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను సంబంధిత కార్యాలయానికి సమర్పించాలని ఆయన సూచించారు. అర్హత కలిగిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఉమాపతి కోరారు.

## నేడు పి. శివశంకర్ 96వ జయంతి

-రవీంద్రభారతిలో సభ. .

- హాజరు కానున్న సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ కేంద్ర మంత్రి, గవర్నర్, న్యాయవాది, రాజ్యసభ సభ్యుడు పుంజాల శివశంకర్ 96వ జయంతి వేడుకలు నేడు రావీంద్రభారతిలో జరగనున్నాయి. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. శివశంకర్ 1980లలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రభుత్వాల్లో కీలక పదవులు నిర్వహించారు. లి"ప్రధానమంత్రి తర్వాత అత్యంత శక్తిమంతమైన వ్యక్తి"లిగా 1986లో "ఇండియా టుడే" పత్రిక ఆయనను అభివర్ణించింది. న్యాయ, విదేశాంగ, పెట్రోలియం శాఖల మంత్రిగా పనిచేసిన ఆయన, పంజాబ్ ఒప్పందం, గంగా జలాల ఒప్పందం వంటి కీలక అంశాల్లో ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్ శివార్లలోని మామిపల్లి గ్రామం నుంచి వచ్చిన శివశంకర్, మునిసిపల్ క్లర్క్‌గా పనిచేస్తూ న్యాయవాదిగా ఎదిగారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని వదిలి రాజకీయాల్లోకి వచ్చిన ఆయన, గాంధీ కుటుంబానికి అత్యంత విశ్వసనీయుడిగా నిలిచారు. అధికారంలో ఉండే సమయంలో ప్రచారానికి దూరంగా ఉండే శివశంకర్, తన పని పట్ల నిబద్ధత, నిరాడంబరతకు ప్రసిద్ధి. "నా రాజకీయాలు గాంధీ కుటుంబ సేవకు మాత్రమే" అని ఆయన చెప్పిన మాటలు ఇప్పటికీ గుర్తుండేలా ఉన్నాయి.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు



**సైదాపూర్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండల కేంద్రంలో శనివారం ఉదయం నుంచే రైతులు యూరియా కోసం బారులు తీరారు. విశాల పరపతి సహకార సంఘానికి 230 బస్తాల యూరియా వచ్చిందన్న సమాచారం తెలిసిన వెంటనే, యూరియా దొరుకుతుందో లేదోనన్న ఆందోళనతో రైతులు తెల్లవారుజామునే సంఘం వద్దకు చేరుకున్నారు. క్యూలో నిలబడేందుకు కొంతమంది రైతులు తమ చెప్పులను వరుసలో పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘం వద్దకు చేరుకొని చెప్పులను తొలగించారు. అనంతరం వ్యవస్థబద్ధంగా రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు.

## మంత్రులకు రాఖీ కట్టిన వెన్నం రజిత



**కరీంనగర్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాఖీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం రజిత రెడ్డి. సోదరభావంతో రాఖీ కట్టడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

## లక్ష్మణ్ కుమార్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన సోదరీమణులు



**ధర్మపురి, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించగా, సోదరీమణులు, మాజీ కౌన్సిలర్లు మంత్రి గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## "మీ అవినీతికి మేం రక్ష, మా దోపిడీకి మీరు రక్ష"

**కాంగ్రెస్ -బీఆర్ఎస్పై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్**





**కరీంనగర్, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పర అవినీతికి రక్షగా నిలుస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తన నివాసంలో రాఖీ వేడుకల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడం, విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్‌లో చర్చించకపోవడం వెనుక రాజకీయ లబ్ధి ఉందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేటీఆర్‌కు సవాల్ విసిరారు. "దమ్ముంటే కుటుంబంతో కలిసి గుడికి వచ్చి ప్రమాణం చేయండి" అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, బ్లాక్ మెయిల్, వసూళ్లకు సంబంధించి సిట్‌కు పరిమితి ఉందని, పూర్తి స్థాయి విచారణకు సీబీఐ, ఈడీ జోక్యం అవసరమని పేర్కొన్నారు. ఎస్ఐబీ చీఫ్ నియామకంపై కేంద్ర హోంశాఖ నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపించారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు, ఫార్ములా ఈ రేసు వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. "సిట్ అధికారులపై నమ్మకం ఉంది, కానీ రాష్ట్ర ప్రభుత్వంపై లేదు" అని స్పష్టం చేశారు.

## నల్లగొండలో ఘనంగా రాఖీ పండుగ



**నల్లగొండ, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అన్న- చెల్లెల అనుబంధానికి , ప్రేమానురాగాలకు ,ఆప్యాయతకు , ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగను నల్లగొండ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి ఆశీర్వచనాలు తీసుకున్నారు రాఖీ సెంటర్లు ,స్వీట్ సెంటర్ లు రద్దుగా కనిపించాయి గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రాఖీ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు.

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను కలిసిన కల్వకుర్తి ఆర్డీవో



**అచ్చంపేట,ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** అచ్చంపేట పట్టణ పరిధిలోని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ను హైదరాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో కల్వకుర్తి డివిజన్ కి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, శనివారము అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం కల్వకుర్తి లో ఉన్న రెవెన్యూ విషయాలపై చర్చించడం జరిగింది.

# అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలు



కరీంనగర్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ఘనంగా నిర్వహించామని బీజేపీ నాయకులు, మాజీ మేయర్ వై. సునీల్ రావు తెలిపారు. రక్షాబంధన్ అనేది భారతీయ కుటుంబ సంబంధాల దృఢత్వాన్ని ప్రతిబింబించే పర్వదినమని ఆయన పేర్కొన్నారు.శనివారం 33వ డివిజన్ భగత్ నగర్‌లో మాజీ మేయర్ సునీల్ రావుకు ఆయన సోదరీ సుధీర రాఖీ కట్టి, స్వీట్ తినిపించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో బ్రహ్మకుమారీలు, బీజేపీ సౌత్ జోన్ అధ్యక్షురాలు గాయత్రీ దేవి, పలువురు మహిళలు, యువతులు రాఖీ కట్టి ప్రేమానురాగాన్ని పంచుకున్నారు. నగర ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



గోదావరిఖని, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)

యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు అధ్యక్షుడు కౌటం సతీష్ నేతృత్వంలో ఖని రీగల్ షుమార్ట్ వద్ద వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా కాల్వ లింగస్వామి జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు.యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని, దేశాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలని లింగస్వామి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ముస్తఫా, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, బెంద్రం రాజిరెడ్డి, దూళికట్ట సతీష్, కుడిదుల శివ బాబుమియా, కళ్యాణి సింహాచలం, దాసరి విజయ్, నజీముద్దీన్, బూర్ల శ్రీనివాస్, పంజా శ్రీనివాస్, ఆడేపు దశరథం, కుంట సది, భాస్కర్, అల్లి శంకర్, తౌటంశాంత, దొంతుల కిరణ్, చొప్పరి శ్రీనివాస్, గంగ మల్లేష్, కన్నాల హరీష్, శివాజీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం

కరీంనగర్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)




స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక ఘట్టమైన క్విట్ ఇండియా ఉద్యమాన్ని పురస్కరించుకొని నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి, ఉద్యమ తాత్పర్యాన్ని వివరించారు. 1942 ఆగస్టు 8న వార్ధాలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 'క్విట్ ఇండియా' తీర్మానం ఆమోదించిందని, ఆగస్టు 9న ఉద్యమం ప్రారంభమై ఎందరో ఉద్యమకారులు అమరులయ్యారని ఆయన గుర్తు చేశారు. గాంధీ, నెహ్రూ వంటి మహానేతల నేతృత్వంలో సాగిన పోరాటం వల్లే ఈనాడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని, అటువంటి కాంగ్రెస్ జెండా మోయడాన్ని గర్వంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, రవీందర్ గౌడ్, మేరాజ్, అష్రఫ్, సుదర్శన్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, జ్యోతిరెడ్డి, మాసూమ్ ఖాన్, యనమల మంజుల, హసీనా, సాయిరాం, బషీర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్షల్ దుర్గం నగేష్ జన్మదిన వేడుకలు




రామగుండం, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):

సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్షల్ దుర్గం నగేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదానం, పేద పిల్లలకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. "పే బ్యాక్ టు ద సొసైటీ" నినాదంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్న నగేష్ ఆదర్శమని నాయకులు ప్రశంసించారు. ఈ వేడుకల్లో మల్లన్న, ఉప్పల రామేశం, దుర్గం ప్రమీల, కామెర పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పి. శివ శంకర్ –కాంగ్రెస్ 'ఐరన్ మాన్'





భారత రాజకీయ చరిత్రలో 80వ దశకంలో దేశ రాజకీయం కుదుపులకు గురైన తరుణం వచ్చింది. అప్పటివరకు కేవలం న్యాయవాది, న్యాయమూర్తి, కేంద్ర మంత్రిగా మాత్రమే పేరుగాంచిన పి. శివ శంకర్, ఆ సమయంలోనే కాంగ్రెస్ పార్టీకి 'శక్తి కేంద్రమైన' వ్యక్తిగా ఎదిగారు. సాదాసీదా వ్యక్తిత్వం, గంభీరమైన తీరు, కఠిన నిర్ణయాలు తీసుకునే ధైర్యం ఆయన ప్రత్యేకత. 1986లో దేశంలో అంతర్గతంగా పెరిగిన అస్థిరత, పార్టీ అంతర్గత విభేదాలు, మరియు వివిధ ప్రాంతీయ రాజకీయ ఒత్తిళ్ల మధ్య, ఆయన పార్టీని చక్కదిద్దడమే కాకుండా, ప్రధానమంత్రి రాజీవ్ గాంధీకి విశ్వసనీయ సలహాదారుడిగా నిలిచారు.కాంగ్రెస్‌లో విభేదాలు ఉధృతంగా ఉన్న సమయంలో, అనుభవజ్ఞుడైన నిర్వాహకుడిగా శివ శంకర్ తన ప్రతిభ చూపారు. ఆయన తీరు గట్టి క్రమశిక్షణా పరుడి వంటిది. ముఖ్య నిర్ణయాల్లో తడబాటు లేకుండా, విపక్షానికి తగిన సమాధానాలు ఇవ్వడం, పార్టీ బలం పెంచే చర్యలు చేపట్టడం ఆయనకు సహజం. రాజకీయ వ్యూహరచనలో లోతైన అవగాహన, సమస్యల మర్మాన్ని గ్రహించి, సమయోచిత నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనకు ప్రత్యేక స్థానముంది.ఆయనకు 'ఐరన్ మాన్ ఆఫ్ కాంగ్రెస్' అనే బిరుదు రావడం యాదృచ్ఛికం కాదు. కఠినతకు తోడు, సరైన దూరదృష్టి ఉండటమే ఆయన బలం. న్యాయశాస్త్రంలో గట్టి పట్టు ఉన్న కారణంగా, పార్లమెంట్ చర్చలలోనూ, రాజకీయ



వేదికలలోనూ ఆయన మాటకు ప్రత్యేక ప్రాధాన్యం లభించేది. ఒకప్పుడు ఆయన 'రాజకీయాల్లో శివ శంకర్ అంటే సమన్వయం, నియంత్రణ, నిబద్ధత' అని పార్టీ వర్గాల్లో మాట వినిపించేది.శివ శంకర్ రాజకీయ పయనాన్ని పరిశీలిస్తే, అది కేవలం పదవుల కోసం కృషి చేసిన మార్గం కాదు. పార్టీ కష్టాల్లో ఉన్నపుడు ముందుకు వచ్చి బాధ్యత తీసుకున్న నాయకుడి ప్రయాణం. ఆయన శైలి కొందరికి గట్టిగా అనిపించినా, ఫలితాలు మాత్రం పార్టీకి లాభకరంగానే మిగిలాయి. అందుకే ఆయన పేరు, నేటికీ కాంగ్రెస్ చరిత్రలో ఒక 'స్ట్రాంగ్ ఆర్గనైజర్'గా నిలిచింది.పి. శివ శంకర్ 96వ జయంతి సందర్భంగా, ఆయన కృషి, రాజకీయ పటిమ, మరియు కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను స్మరించుకోవడం, నేటి రాజకీయ నాయకులకు ఒక పాఠం. క్రమశిక్షణ, నిబద్ధత, దూరదృష్టిఈ మూడు లక్షణాలు ఉన్నప్పుడే రాజకీయ నాయకత్వం కాలం పరీక్షను తట్టుకుంటుందనే విషయాన్ని ఆయన తన జీవితంతో నిరూపించారు. ఆయన జయంతి సందర్భంగా ఇవ్వే మా ఘన నివాళ్లు.

**వ్యాస కర్త**

ఉప్పు సత్యనారాయణ
సీనియర్ జర్నలిస్టు



# యూరియా కొరతపై రైతుల ఆందోళన

చిగురు మామిడి, ఆగస్టు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):

పండుగ పూట యూరియా కోసం చెప్పులు పెట్టి గంటల తరబడి క్యూలో నిల్చున్న రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోలి బాపురెడ్డి సంయుక్తంగా విమర్శించారు.చిగురు మామిడి మండల కేంద్రంలో యూరియా పంపిణీ జరుగుతుందన్న సమాచారం మేరకు రైతులు ఉదయం నుంచే బస్తాల కోసం క్యూలో నిలిచారని, కానీ సరిపడా నిల్వ లేకపోవడంతో చాలామంది రైతులకు యూరియా దొరకలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలోనే ఇలాంటి దుస్థితి నెలకొనడం



బాధాకరమని పేర్కొన్నారు. ముందస్తు ప్రణాళికలు లేకుండా అధికారులు వ్యవహరించడం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. "హైదరాబాద్‌లో కూర్చుని 'యూరియా సరిపడా ఉంది' అని చెబుతున్న మంత్రుల మాటలు ఆచరణలో కనిపించడం లేదు. వ్యవసాయ శాఖ మంత్రి ఇన్చార్జిగా ఉన్న జిల్లాలోనే రైతులకు యూరియా అందించలేని పరిస్థితి సిగ్గుచేటు" అని వారు విమర్శించారు.కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతుల పట్ల వివక్ష చూపుతున్నాయని ఆరోపించిన వారు, "చిత్తశుద్ధి ఉంటే వెంటనే యూరియా కొరతను నివారించాలి. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం" అని హెచ్చరించారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో మత్తు పదార్థాలపై బహిష్కరణ పిలుపు




కరీంనగర్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):

క్విట్ ఇండియా ఉద్యమ 83వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. "మత్తు పదార్థాలను దూరంగా పెట్టి, సన్మార్గంలో అభివృద్ధి చెందాలి" అని రాష్ట్ర గాంధీ క్లబ్ అధ్యక్షుడు జోగినిపల్లి రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ఉప్పల రామేశం, తాటికొండ భాస్కర్, పెండ్యాల కేశవ రెడ్డి, చిట్టీమల్ల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఘనంగా రక్షాబంధన్



జమ్మికుంట, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):

ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. "నీవు నాకు రక్ష – నేను నీకు రక్ష" నినాదంతో స్వయంసేవకులు రైతులు, హిందూ బంధువులకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో దాసరి రవీందర్, రగోతంరెడ్డి, సారంగపాణి, శివయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ విమానాలకు గగనతలం మూసివేత..

## రెండు నెలల్లోనే పాక్‌కు రూ.400 కోట్ల నష్టం

**ఢిల్లీ ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ పై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం భారత్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే ఆ నిర్ణయాల వల్ల పాక్‌కు భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా భారత్ నుంచి వచ్చే విమానాలకు ఆ దేశం తన గగనతలాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 24 నుంచి భారత విమానాలకు తన గగనతలాన్ని మూసివేసింది. ఈ నిషేధం ఇప్పటికీ ఇంకా కొనసాగుతోంది. అయితే, ఈ నిర్ణయం కారణంగా ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 మధ్య పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి రూ.4.10 బిలియన్ల నష్టం (భారత కరెన్సీలో రూ.410 కోట్లు) వాటిల్లింది. ఈ విషయాన్ని పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అక్కడి అసెంబ్లీలో వెల్లడించినట్లు డాన్ నివేదించింది.

పాక్ ఆంక్షల ప్రభావం రోజుకు 100 నుంచి 150 భారత్‌కు చెందిన విమానాలపై పడింది. దీని ఫలితంగా మొత్తం విమాన రాకపోకల్లో 20 శాతం



తగ్గుదల నమోదైంది. దీంతో అధిక ఛార్జీల నుంచి ఆదాయం తగ్గినట్లు పాక్ మంత్రి అసెంబ్లీకి వివరించినట్లు డాన్ పేర్కొంది. ఈ నిర్ణయంతో రెండు నెలల్లోనే దాదాపు రూ.4.10 బిలయన్ల నష్టం వాటిల్లినట్లు తెలిపింది.

**పాక్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం..**
విమానాలు ఒక దేశ గగనతలం మీదుగా ప్రయాణించినప్పుడు ఆ దేశానికి 'ఓవర్‌ఫ్లైట్ ఫీజులు' చెల్లించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలకు వెళ్లే భారత విమానాలు ఎక్కువగా పాకిస్థాన్ గగనతలాన్ని ఉపయోగిస్తుంటాయి. పాక్ గగనతలాన్ని వినియోగించుకున్నందుకు ఏటా మిలియన్ల డాలర్లు ఆ దేశానికి ఓవర్‌ఫ్లైట్ ఫీజుల కింద చెల్లిస్తుంటాయి. దీని ద్వారా పాక్‌కు ఏటా కోట్లాది డాలర్ల ఆదాయం సమకూరేది. తాజా ఆంక్షల వల్ల పాక్‌కు ఈ ఆదాయం నిలిచిపోయింది. దీని ప్రభావం పాక్ ఆర్థిక వ్యవస్థపై గణనీయంగా ఉంటుందని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.పాకిస్థాన్ ఇలా భారత్ నుంచి వచ్చే విమానాలకు తన గగనతలాన్ని మూసివేయడం ఇదేమీ మొదటిసారి కాదు. జూలై 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. అప్పుడు దాదాపు 400 విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఫలితంగా పాక్ 100 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ప్రస్తుత చర్యతో పాక్ మరోసారి అలాంటి నష్టాలనే ఎదుర్కోవాల్సి వచ్చింది.పలు నివేదికల ప్రకారం.. పాకిస్థాన్ గగనతలం మీదుగా ప్రయాణించే బోయింగ్ 737 విమానాలు ఓవర్‌ఫ్లైట్ ఫీజుగా దాదాపు 580 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద విమానాలకు ఈ ఫీజులు ఇంకా ఎక్కువగానే ఉంటాయి. తాజా నిర్ణయంతో ఓవర్ ఫ్లైట్ ఛార్జీల ద్వారానే పాకిస్థాన్ ప్రతిరోజూ దాదాపు $232,000 మేర నష్టపోతోందని అంచనా. దీనికి తోడు ల్యాండింగ్, పార్కింగ్ వంటి ఇతర ఛార్జీలతో కలిపి రోజువారీ నష్టం దాదాపు $300,000 వరకూ ఉంటుందని అంచనా.

## ఆగస్టు 11న ఢిల్లీలో టెస్లా రెండో షోరూమ్ ప్రారంభం



**ఢిల్లీ ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా.. ఢిల్లీలో రెండో షోరూమ్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఆగస్టు 11న ఈ కొత్త టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు కంపెనీ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్)లో, "ఢిల్లీకి వచ్చేస్తున్నాం - వేచి చూడండి" అంటూ ఒక గ్రాఫిక్‌తో కూడిన పోస్ట్‌ను టెస్లా పంచుకుంది. ఢిల్లీలోని అత్యంత ఖరీదైన ఏరోసిటీ ప్రాంతంలో ఉన్న వరల్డ్‌మార్క్ 3 కాంప్లెక్స్‌లో ఈ కొత్త షోరూమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

## మరోసారి అమెరికాలో కాల్పుల కలకలం



**న్యూయార్క్ ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మరోసారి అగ్రరాజ్యం అమెరికా లో కాల్పులు కలకలం రేపాయి. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ వద్ద ఓ దుండగుడు హఠాత్తుగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు.కాల్పుల ఘటనతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అక్కడి నుంచి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, ఈ ఘటనలో ఇప్పటి వరకూ ఎలాంటి అభియోగాలు నమోదు చేయలేదు.

## మహారాష్ట్రలో కూలిన శిక్షణ విమానం

**హైదరాబాద్ ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహారాష్ట్రలోని పూణే జిల్లాలోని బారామణి విమానాశ్రయం సమీపంలో ఒక శిక్షణా విమానం కూలిపోయింది. రెడ్‌బర్డ్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ యాజమాన్యంలోని విమానం శిక్షణా పూర్తి చేసుకున్న తర్వాత ల్యాండ్‌కు సిద్ధపడుతుండగా టైర్లలో ఒకటి దెబ్బతిన్నట్లుగా గుర్తించాడు. దీంతో పైలట్ అత్యవసరంగా ల్యాండింగ్ చేశాడు. ఆ సమయంలో ముందు చక్రం ఊడిపోయింది. విమానం రన్‌వే నుంచి పక్కకు వెళ్లిపోయింది. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ఒక సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. పైలట్ సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## డోపింగ్ కేసుల్లో టాప్‌లో భారత్

### రాజ్యసభలో క్రీడామంత్రి మన్సుఖ్ మాండవీయ వెల్లడి



**న్యూఢిల్లీ ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
2024లో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ(నాడా) డోపింగ్ కేసుల్లో భారత్ అగ్రస్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో క్రీడా మంత్రిత్వశాఖ వెల్లడించింది. భారత అథ్లెట్లు డోపింగ్ నిరోధలకు పాల్పడుతున్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా? అని రాజ్యసభ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గఢి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రిత్వశాఖ పై విధంగా సమాధానమిచ్చింది. క్రీడల్లో డోపింగ్ ముప్పును అరికట్టడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. 2024 ఏడాదిలో ప్రపంచ దేశాల్లోకెల్లా అత్యధికంగా 260మంది అథ్లెట్లకు పాజిటివ్ వచ్చినట్లు పేర్కొంది. గత ఏడాది మొత్తం 7,466మంది అథ్లెట్లకు పరీక్షలు నిర్వహించగా.. 260 అథ్లెట్లకు పాజిటివ్‌గా వచ్చినట్లు, ఇది 2019 నమోదైన 224 మార్క్‌ను అధిగమించినట్లు క్రీడా మంత్రిత్వశాఖ తెలిపింది. అథ్లెటిక్స్ విభాగంలో అత్యధికంగా పాజిటివ్ కేసుల సంఖ్య నమోదైనట్లు, ఇది 2023లో 61గా ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య 76కు పెరిగినట్లు ఆయన తెలిపారు. లిఫ్టింగ్ 43, రెజ్లింగ్ 29, బాక్సింగ్ 17 కేసులతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ(వాడా) నివేదిక ప్రకారం 2023లో భారతదేశంలో 213 పాజిటివ్ కేసులో నమోదయ్యాయని జూన్ నెలలో వెల్లడించింది.

## దివ్యాంగురాలిపై సామూహిక అత్యాచారం..

### వీడియో రికార్డ్ చేసి ఆమె సోదరుడికి పంపిన నిందితులు



**బెంగళూరు ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దివ్యాంగురాలైన యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిని రికార్డ్ చేసి ఆమె సోదరుడి మొబైల్ ఫోన్‌కు పంపారు. ఆ వ్యక్తి ఫిర్యాదుతో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. కర్ణాటకలోని హసన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పెన్షన్ మొహల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతానికి చెందిన వికలాంగ యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వీడియో రికార్డ్ చేయడంతోపాటు బాధితురాలి సోదరుడికి దానిని పంపారు. కొంతసేపటి తర్వాత ఆ వీడియో క్లిప్‌ను డిలీట్ చేశారు.కాగా, వాట్సాప్ ద్వారా వచ్చిన వీడియో క్లిప్ చూసి బాధిత యువతి సోదరుడు షాక్ అయ్యాడు. ఆధారం కోసం తన స్నేహితుడికి దానిని షేర్ చేశాడు. ఆ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితులను అబ్దుల్ అఫ్తాబ్, రజిక్ పాషా, ఉమ్రాన్‌గా గుర్తించి వారిని అరెస్ట్ చేశారు.మరోవైపు దివ్యాంగురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులు బాధితురాలిని, ఆమె కుటుంబాన్ని బెదిరించడానికి లేదా అవమానించడానికి వీడియో రికార్డ్ చేసి ఆమె సోదరుడికి పంపి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. అయితే ఈ సంఘటన హసన్‌లో ఉద్రిక్తతలకు దారి తీసింది. స్థానికులు నిరసన చేపట్టారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం





**హుస్నాబాద్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ, కేక్ కట్ కార్యక్రమాలు నిర్వహించారు.
యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కాంతాల శివరెడ్డి మాట్లాడుతూ, "యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ఎదగడానికి ఇది మంచి వేదిక" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, అఖిల్, చైతన్య, శ్రీశైలం, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో చండీ హోమం





**హుస్నాబాద్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పౌర్ణమి సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో చండీ హోమం నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో మహాగణపతి, నవగ్రహ పూజలు, పంచామృత అభిషేకం నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో శివయ్య, పద్మ రవీందర్, పున్నసది, పరమేశ్వర్, వినయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వీరసైనికుడి సమాధికి రాఖీ కట్టి కన్నీటి నివాళి



**హుస్నాబాద్, ఆగస్టు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాఖీ పర్వదినం సందర్భంగా 2014లో ఛత్తీస్‌గఢ్‌లో వీరమరణం పొందిన సీఆర్పీఎఫ్ జవాన్ గుగులోతు నరసింహ నాయక్ సమాధికి అక్కాచెల్లెళ్లు రాఖీ కట్టి ప్రేమానురాగాన్ని చాటారు. అక్కన్నపేట మండలం రాజు తండాకు చెందిన రాజమ్మ, బులమ్మ, శ్రీలతలు ప్రతి ఏటా విగ్రహానికి రాఖీ కడుతూ కన్నీటి నివాళి అర్పిస్తున్నారు. "ఒక్కగానొక్క అన్నయ్యను కోల్పోయిన బాధను మాటల్లో చెప్పలేం" అని వారు వాపోయారు. ప్రభుత్వం నుంచి సహాయం అందలేదని, కనీసం ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఉగ్రవాదుల తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు వీరమరణం

**న్యూఢిల్లీ ఆగస్టు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జమ్ము కశ్మీర్ లో ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. తాజాగా కుల్గామ్ లో ఉగ్రవాదుల తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు వీరమరణం పొందారు. మరో ఇద్దరు గాయపడ్డారు.పహల్గాం ఉగ్రదాడి తర్వాత కశ్మీర్ వ్యాప్తంగా ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా దళాలు పలు ఆపరేషన్‌లు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దక్షిణ కశ్మీర్ జిల్లాలోని అఖల్ వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా దళాలు ఆ ప్రాంతంలో ఆగస్టు 1న ఆపరేషన్ అఖల్ పేరుతో కార్డన్ సెర్చ్ ప్రారంభించారు. ఈ ఆపరేషన్ శనివారం తొమ్మిదో రోజుకు చేరుకుంది.ఈ ఆపరేషన్‌లో భాగంగా శుక్రవారం రాత్రి జవాన్లు, ఉగ్రవాదులకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు గాయపడినట్లు అధికారులు తెలిపారు. మరణించిన సైనికులను లాన్స్ నాయక్ ప్రీత్‌పాల్ సింగ్, సిపాయి హర్మిందర్ సింగ్‌గా గుర్తించారు. ఈ మేరకు ఇండియన్ ఆర్మీ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల మృతికి సంతాపం తెలియజేసింది. కాగా, ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటి వరకూ ఐదుగురికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. సుమారు 10 మంది గాయపడ్డారు.

## బిజినెస్

# మళ్లీ పెరిగిన బంగారం ధర..

బంగారం ధర మళ్లీ ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువ అవుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడం బంగారం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఆగస్టు 9న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 1, 03, 320కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 94, 710కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర స్వల్పంగా పెరిగింది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 03, 470కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 94, 860కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 03, 320కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 94, 710కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో



ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)**

హైదరాబాద్‌లో రూ. 1, 03, 320, రూ. 94, 710
విజయవాడలో రూ. 1, 03, 320, రూ. 94, 710
ఢిల్లీలో రూ. 1, 03, 470, రూ. 94, 860
ముంబైలో రూ. 1, 03, 320, రూ. 94, 710
వడోదరలో రూ. 1, 03, 370, రూ. 94, 760
కోల్‌కతాలో రూ. 1, 03, 320, రూ. 94, 710
చెన్నైలో రూ. 1, 03, 320, రూ. 94, 710
బెంగళూరులో రూ. 1, 03, 320, రూ. 94, 710
కేరళలో రూ. 1, 03, 320, రూ. 94, 710
పుణెలో రూ. 1, 03, 320, రూ. 94, 710

**ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)**

హైదరాబాద్‌లో రూ. 1, 26, 900
విజయవాడలో రూ. 1, 26, 900
ఢిల్లీలో రూ. 1, 16, 900
చెన్నైలో రూ. 1, 26, 900
కోల్‌కతాలో రూ. 1, 16, 900
కేరళలో రూ. 1, 26, 900
ముంబైలో రూ. 1, 16, 900
బెంగళూరులో రూ. 1, 16, 900
వడోదరలో రూ. 1, 16, 900
అహ్మదాబాద్‌లో రూ. 1, 16, 900

# ఎస్బీఐ క్యూ1 లాభం రూ.21,201 కోట్లు




**ముంబై, ఆగస్టు 9**

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో రూ.21,201 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని సాధించింది. గతంతో పోల్చితే ఇది 9.71 శాతం ఎక్కువని శుక్రవారం బ్యాంక్ ప్రకటించింది. ట్రెజరీ, ఫారెక్స్ ఆదాయాలు పెరగడమే ఇందుకు కారణంగా పేర్కొన్నది.కాగా, స్టాండలోన్ నికర లాభం రూ.19,160 కోట్లుగా ఉన్నది. ఇదిలావుంటే తొలి త్రైమాసికంలో దేశంలోని 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు కలిపితే రూ.44,218 కోట్లకు చేరాయి. నిరుడుతో చూస్తే ఇది 11 శాతం అధికం. ఇందులో ఒక్క ఎస్బీఐ వాటానే సగానికి చేరువగా ఉండటం విశేషం

# టారిఫ్‌లతో భారత్‌కు తిప్పలే.

## ఈ సారి జీడీపీ 6 శాతమే : మూడీస్




**న్యూఢిల్లీ, ఆగస్టు 9**

దేశ జీడీపీ వృద్ధిరేటు ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6 శాతానికే పరిమితం కావచ్చని ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ శుక్రవారం అంచనా వేసింది. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 50 శాతం సుంకాలు అమలైతే భారత ఆర్థిక వృద్ధిరేటు 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) పడిపోయే ప్రమాదం ఉందన్నది. ఇదిలావుంటే వచ్చే ఏడాది ప్రపంచ వాణిజ్యం ట్రంప్ టారిఫ్‌లతో ప్రభావితం కాగలదని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) హెచ్చరించింది. ట్రేడ్ గ్రోత్ అంచనా మునుపు వేసినట్టుగా 2.5 శాతంగా ఉండదని, 1.8 శాతానికే పరిమితం కాగలదన్నది. అయితే ఈ ఏడాది వాణిజ్య వృద్ధి 0.9 శాతంగా ఉండొచ్చని పేర్కొన్నది. సుంకాల భయంతో ఆయా దేశాలు పెద్ద ఎత్తున దిగుమతులకు దిగుతుండటమే ఈ వృద్ధికి కారణమని చెప్పుకొచ్చింది.మరోవైపు అమెరికాతోపాటు మరికొన్ని దేశాలతో వాణిజ్య ఒప్పందాలకు చర్చలు జరుపుతున్నామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కాగా, టారిఫ్ నిర్ణయాలు విఫలమయ్యాయని ట్రంప్‌కు వచ్చే 6-9 నెలల్లో అవగతమవుతుందని ప్రధాన మంత్రి ఆర్థిక సలహాదారు మండలి సభ్యుడు నీలేకాంత్ మిశ్రా అన్నారు. ఇక అమెరికాతో వాణిజ్య ఒప్పందం సందర్భంగా భారత్ ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకావద్దని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ సూచించారు.

# బుమ్రా కాదు సిరాజే ‘అత్యుత్తమ బౌలర్’..కారణమిదే!

భారత జట్టులో బెస్టు బౌలర్ ఎవరు?.. ఈ ప్రశ్న చిన్నపిల్లాడిని అడిగినా ఇంకెవరు జస్ప్రీత్ బుమ్రా అని ఠక్కున చెప్పేస్తారు. కానీ, ఇకపై ఈ సమాధానం మారనుంది. అవును.. టీమిండియా అత్యుత్తమ పేసర్ ఎవరు? అనడితే.. మహ్మద్ సిరాజ్ అని చెప్పే రోజులు రాబోతున్నాయి. ఒకప్పుడు సపోర్టు బౌలర్ అనిపించుకున్న అతడు ప్రధాన బౌలర్ అనే స్థాయికి ఎదిగాడు. పర్యటనలో వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా మూడు మ్యాచ్‌లకే పరిమితం కాగా.. ఏమాత్రం విశ్రాంతి కోరకుండా ఐదుకు ఐదు టెస్టులు ఆడాడీ పేస్ గన్. అందుకే ఈ హైదరాబాదీనే భారత బౌలింగ్ దళపతి అని పలువురు దిగ్గజాలు ముక్తకంఠంతో చెబుతున్నారు. పాకిస్థాన్ వెటరన్ వసీం అక్రమ్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు.క్రికెట్‌లో ఒక్క సిరీస్ చాలు శిఖరాలు చేరుకోవడానికి. గొప్ప ప్రదర్శన చేశారంటే యావత్ ప్రపంచం జేజేలు పలుకుతుంది. ఇంగ్లండ్ పర్యటనలో ఇరగదీసిన భారత పేసర్



మహ్మద్ సిరాజ్ ఇప్పుడు ప్రశంసల జల్లులో తడిసి మురిసిపోతున్నాడు. ఓవల్ టెస్టుతో హీరో మహ్మద్ సిరాజ్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది క్రికెట్ అయ్యాడు. మాజీ పేసర్లు, దిగ్గజ ప్లేయర్లు ఎవరి నోట విన్నా సిరాజ్ చాలా గొప్ప బౌలర్ అనే మాటలే వినిపిస్తున్నాయి. వసీం అక్రమ్ కూడా భారత జట్టు అత్యుత్తమ బౌలర్ బుమ్రా కాదని.. మాయా భాయ్‌కే ఓటేశాడు.నేను క్రికెట్ మ్యాచ్‌లు అరుదుగా చూస్తాను. కానీ, ఓవల్ టెస్టులో ఐదోరోజు రెప్పవాల్చకుండా చూశా. సిరాజ్ ఆకలితో ఉన్న సింహంలా కనిపించాడు. జట్టును గెలిపించేందుకు అతడు గొప్ప ప్రదర్శన చేశాడు. ఐదు మ్యాచుల్లో 186 ఓవర్లు వేయడం మామూలు విషయం కాదు. వెయ్యికి పైగా బంతులు వేసినా.. ఓవ్‌లో ఐదో రోజు కూడా ఉత్సాహంగా బంతి అందుకున్నాడు సిరాజ్. ఇకపై అతడు సపోర్ట్ బౌలర్ కాదు. ముందుండి పేస్ దళాన్ని నడిపించే నాయకుడు.నాలుగో రోజు హ్యారీ బ్రూక్ క్యాచ్ వదిలేసినా సరే మియా భాయ్ నమ్మకాన్ని కోల్పోలేదు. ఒక యోధుడి లక్షణమది. నాకు ఓవల్ టెస్టు చూశాక టెస్టు క్రికెట్‌కు ఇప్పట్లో ఢోకా లేదనిపించింది’ అని పాక్ లెజెండ్ వెల్లడించాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో నిప్పులు చెరిగిన సిరాజ్ 23 వికెట్లతో సత్తా చాటాడు. ఓవల్ టెస్టులో అసాధారణ ప్రదర్శనతో జట్టు సిరీస్ సమం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ఇకపై జరుగోయే టెస్టు సిరీస్‌లో బుమ్రా ఆడకున్నా సిరాజ్ ఉన్నాడనే నమ్మకాన్ని కెప్టెన్ గిల్, హెడ్‌కోచ్ గంభీర్‌లకు కలిగించాడీ పేస్ గన్.

# పంజా విసిరిన కివీస్.. టెస్టు సిరీస్‌లో జింబాబ్వే వైట్‌వాష్..!

సుదీర్ఘ ఫార్మాట్‌లో న్యూజిలాండ్ భారీ విజయాన్ని నమోదు చేసింది. రెండో టెస్టులో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన కివీస్ ఆతిథ్య జింబాబ్వే ను వణికిస్తూ ఇన్నింగ్స్ 369 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. బ్యాటర్ల వైఫల్యంతో తొలి ఇన్నింగ్స్‌లో 125కే కుప్పకూలిన ఆతిథ్య జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ అంతకంటే తక్కువకే చతికిపడింది. రచిన్(165), కాన్వే (153), నికోల్స్(150) శతకాల మోతతో కుదేలైన జింబాబ్వేను కుర్ర స్పిన్నర్ జకరీ ఫౌల్క్(5-37) గట్టి దెబ్బకొట్టాడు. పేసర్ మ్యాట్ హెన్రీ (2-16) సైతం ఓ చేయి వేయడంతో శాంట్నర్ సేన జింబాబ్వేను వైట్‌వాష్ చేసింది.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో న్యూజిలాండ్ జోరు కొనసాగుతోంది. తొలి టెస్టులో భారీ తేడాతో గెలుపొందిన కివీస్ రెండో మ్యాచ్‌లోనూ తిరుగులేని



ఆటతో జింబాబ్వేను ఓడించింది. క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు సెంచరీతో విరుచుకుపడితే.. బౌలర్లు వికెట్ల పండుగతో ఆతిథ్య జట్టుకు ఘోరమైన పరాజయాన్ని అందించారు.మ్యాట్ హెన్రీ(5-40) విజృంభణతో తొలుత జింబాబ్వేను 125కే కట్టడి చేసిన కివీస్.. తొలి ఇన్నింగ్స్‌లో కొండంత స్కోర్ చేసింది. ఓపెనర్ డెవాన్ కాన్వే(153 ), హెన్రీ నికోలస్ (150), రచిన్ రవీంద్ర(165)లు సెంచరీలతో కదం తొక్కగా.. విల్ యంగ్(74) అర్ధ శతకంతో రాణించాడు. దాంతో, తొలి ఇన్నింగ్స్‌ను 601-3 వద్ద డిక్లేర్ చేసిన కివీస్.. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లోనూ ప్రత్యర్థి భరతం పట్టింది.తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో జింబాబ్వే పతనాన్ని శాసించిన హెన్రీ రెండో ఇన్నింగ్స్‌లోనూ తన పేస్ పవర్ చూపిస్తూ ఆదిలోనే రెండు వికెట్లు పడగొట్టాడు. ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్ (0), బ్రెండన్ టేలర్(7)లను ఔట్ చేశాడు. ఆ తర్వాత కుర్రాడు జకరీ ఫౌల్కెస్ (5-37) బంతిని గింగిరాలు తిప్పుడూ జింబాబ్వే బ్యాటర్లను క్రీజులో నిలువనీయలేదు. అతడి స్పిన్‌కు బదులివ్వలేక మిడిలార్డర్ కుప్పకూలగా.. నిక్ వెల్చ్(47 నాటౌట్) మత్రం కాసేపు పోరాడాడు. కానీ, సహచరులు ఇలా వచ్చి అలా వెళ్లడంతో జింబాబ్వే తమ టెస్టు చరిత్రలో దారుణ ఓటమిని మూటగట్టుకుంది.

## స్పోర్ట్స్

# ఆకాశ్‌దీప్‌ను నిషేధించాలి..

### బెన్ డకెట్ కోచ్ డిమాండ్..! ఇంతకీ వివాదం ఏంటంటే..?



భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. కానీ, చివరి టెస్ట్ వివాదం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. సిరీస్ 2-2 తేడాతో డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో మైదానంలో ఆటగాళ్ల మధ్య చాలా విభేదాలు కనిపించాయి. అయితే, కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగిన ఐదవ మ్యాచ్‌లో జరిగిన ఘటనపై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఇది టీమిండియా బౌలర్ ఆకాశ్ దీప్‌కు సంబంధించింది. అయితే, ఇందులో ఫాస్ట్ బౌలర్ తప్పేం లేకపోయినా ఇంగ్లిష్ ప్లేయర్ బెన్ డకెట్ కోచ్ ఆకాశ్ దీప్‌ను నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో డకెట్‌ను ఆకాశ్ దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో ఆకాశ్ దీప్ డకెట్ భుజంపై చేసి వేసి మాట్లాడడం కనిపించింది. ఈ సమయంలో ఆకాశ్ దీప్ నవ్వుతూ ఏదో చెప్పాడు. ఇద్దరూ మంచి స్నేహితుల్లా కనిపించారు. ఈ సిరీస్‌లో డకెట్‌ను ఆకాశ్‌దీప్ పలుసార్లు అవుట్ చేశాడు.పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో డకెట్ వద్దకు చేరుకోవడంతో కేఎల్ రాహుల్ ఆకాశ్ను దూరం తీసుకువెళ్లాడు. సిరీస్ ముగిసిపోయినా ఇందుకు సంబంధించి వివాదం కొనసాగుతున్నది. పలువురు క్రికెట్ పండితులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆకాశ్‌దీప్ అలా చేసి ఉండకూడదని పేర్కొంటున్నారు. అయితే, బ్యాట్స్‌మెన్ అవుట్ అయినప్పుడు చాలా కోపంగా ఉంటారని పేర్కొంటున్నారు. ఆకాశ్‌పై ఐసీసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా డకెట్ వ్యక్తిగత కోచ్ జేమ్స్ నాట్ మాత్రం కొన్ని మ్యాచుల నుంచి నిషేధించాలని టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐసీసీని డిమాండ్ చేశారు. ఇదంతా సిరీస్‌లో భాగమైనా.. యువ ఆటగాళ్లు ఇలాంటి వాటి నుంచి ప్రేరణ పొందకుండా ఉండేందుకు ఆకాశ్‌దీప్‌పై నిషేధం విధించాలని.. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఈ సిరీస్‌లో డకెట్ 51.33 సగటుతో 462 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 82.94గా ఉన్నది. డకెట్ చాలా ప్రశాంతమైన బ్యాట్స్‌మెన్ అని.. చాలాపోటీతత్వం అతనిలో ఉందని నాట్ తెలిపారు.